

జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద !


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 335 ఆదివారం 12 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## కార్పోరేట్‌కు దీటుగా

# కొత్త ఉస్మానియా

- నెలాఖరులోగా కొత్త ఉస్మానియా
- నిర్మాణానికి శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం



హైదరాబాద్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త):

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు.

మిగతా 2లో.



2లో.

## ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... !

: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఫార్ములా ఈ-కార్ రేసులో కేసు నమోదు చేస్తే లొట్టపీసు అనడమేమిటని కేటీఆర్‌పై ఆగ్రహం

ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మంత్రి

ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని వెల్లడి

## రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణ పర్యటన ఖరారు

ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు వస్తున్న రాహుల్, ఖర్గే

'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో పాల్గొననున్న అగ్ర నేతలు

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందంటూ కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు



2లో.

## కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు హైదరాబాద్ యువకుల

# జలసమాధి

- హైదరాబాద్ నుంచి కొండపోచమ్మకు వచ్చిన ఏడుగురు హైదరాబాద్ యువకులు
- ఈత కోసం వెళ్లి ఐదుగురి మృతి
- మృతి చెందిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు

సెల్ఫీల సరదా ప్రాణాలు తీసిన సంఘటన సిద్దిపేట జిల్లా, మర్కుక్ మం డలం, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో చోటుచేసుకుంది. శనివారం ఉదయం ఐదుగురు యువకులు రిజర్వాయర్‌లో పడి మృత్యువాతపడ్డారు. మరో ఇ ద్దరు యు వకులు సురక్షితంగా బయటపడ్డారు.



2లో.

## సంక్రాంతి తరువాత కేబినెట్ విస్తరణ

త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

పార్టీలో పనిచేసిన వారికే పదవులు

దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం

మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో.

## భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు

భువనగిరిజనవరి11,(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి



జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు.

మిగతాది 2లో...

## తెలంగాణ పదేళ్లు ప్రశాంతంగా ఉంది...

### కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారింది: కేటీఆర్

యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై దాడి ఘటనను ఖండించిన కేటీఆర్

ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు కాంగ్రెస్‌కు అలవాటు అని విమర్శ

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్న కేటీఆర్



జనవరి11,(జర్నలిస్ట్ వార్త): పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... అక్కడ్నించి ఆ పార్టీ నేతలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భువనగిరి కార్యాలయంపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యాలయంపై దాడులు చేసిన వారితో పాటు వారి వెనుక ఉన్న నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## 13నుంచి 15 వరకు అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్

కైట్ అండ్ స్వీట్ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల వారు పాల్గొంటారన్న మంత్రి

50 దేశాలకు చెందిన 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్న మంత్రి

మూడ్రోజుల పాటు కైట్ ఫెస్టివల్ ఉంటుందన్న జూపల్లి



2లో.

# ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... !

## : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, కానీ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేసిన వారిని మాత్రం వదిలేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేస్ నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేస్తే లొట్టపీసు అంటూ కేటీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమిటన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో మంత్రులు తప్పులు చేసి... ఇప్పుడు తామేదో చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మంత్రులు చెబితే తాము కొన్ని పనులు చేశామని పలువురు అధికారులు ఏసీబీ విచారణలో వెల్లడిస్తున్నారని తెలిపారు. ఫార్ములా ఈ-కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ కేసులో ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ ఎంటర్ అయిందన్నారు.కేటీఆర్‌ను ఏసీబీ ఎందుకు అరెస్ట్ చేయలేదని బీజేపీ నేతలు అడుగుతున్నారని, మరి ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదో వాళ్లు కూడా చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. రైతు భరోసా విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా వస్తుందని హామీ ఇచ్చారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు.

# సంక్రాంతి తరువాత కేబినెట్ విస్తరణ




హైదరాబాద్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త): మంత్రివర్గ వి స్తరణ సంక్రాంతి పండుగ తర్వాత ఉంటుంద ని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచనప్రాయంగా వెల్లడించారు. మిగిలిన నామినేటెడ్ పదవులను నెల రోజులలో భర్తీ చేయబోతున్నామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన, క ష్టపడుతున్న వారికే పదవులు దక్కుతాయని ఆ యన స్పష్టం చేశారు. ఎవరేవరూ ఏమేమి చేశారో, చేస్తున్నారో అందరి చిట్టా అధిష్ఠానం వద్ద ఉందని అన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ శ నివారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్ చా ట్ చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు, బీఆర్ఎస్ ఎ మ్మెల్యేలు తమతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన చెప్పారు. ఈ చేరికలు కూడా సంకాంత్రి తర్వాతనేఉంటాయని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని 2, 3 రోజులలో ప్రకటిస్తామని, అయితే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం తమ మిత్ర పక్షాలు ప్రకటించే అభ్యర్థికి మద్దతు ఇస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోసం నలుగురి పేర్లు పార్టీ పరిశీలనలో ఉన్నాయని వారిలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డితో పాటు ప్రసన్న హరికృష్ణ, రిటైర్డు పోలీస్ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలలో ఉన్నట్టు వివరించారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఫార్ములా ఈరేస్‌కార్ వ్యవహారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆయన వ్యాఖ్యలను పరిశీలించాక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- రేసు కార్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని దానం నాగేందర్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతకుముందు కూడా హైడ్రా వల్ల ప్రజలకు నష్టం జరుగుతోందని, కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని దానం వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి మీడియా తీసుకెళ్లగా ఆయన పై విధంగా స్పందించారు.

# కార్పోరేట్‌కు దీటుగా కొత్త ఉస్మానియా

(మొదటి పేజి తరువాయి)పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# జలసమాధి



ధనుష్ లోహిత్ దినేశ్వర్ జతిన్ సాహిల్

**గజ్వేల్** జనవరి11,(జర్నలిస్ట్ వార్త):
వివరాల్లో కి వెళ్తే.. సికింద్రాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు నాలుగు ద్విచక్ర వాహనాలపై శనివా రం కొండపోచమ్మ రిజర్వాయర్‌కు వచ్చారు. ఈత కోసం వా రు ఒకరి చేయి ఒకరు పట్టుకొని రిజర్వాయర్‌లో సె ల్ఫీలు దిగాలన్న ఉత్సాహంతో లోపలికి దిగారు. వారంతా అలా సెల్ఫీలు తీసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా రిజర్వాయర్‌లోకి జారీ మునిగిపోయారు. అనూహ్యంగా జరిగిన ఈ పరిణామంతో ఐదుగురు యువకులు నీటిలో మునిగి మృత్యువాత పడగా మరో ఇద్దరు యువకులు మాత్రం ఈదుకుంటూ సురక్షితంగా బయటకు వచ్చారు. రిజర్వాయర్‌లో తమ స్నేహితులు మునిగిన వెంటనే మిగిలిన ఇద్దరు యువకులు ఆర్తనాదాలు చేసినా వారి రోదన అరణ్యరోదనగా మిగిలింది.
దూరంగా ఉన్న ఒకరిద్దరు పోలీసులకు సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకొని పైఅధికారులకు సమాచారం చేరవేశారు. వెంటనే గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ములుగు, మర్కుక్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి గల్లంతైన వారిని గజఈతగాళ్లను రప్పించి బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. సంఘటన స్థలాన్ని చేరుకున్న సిపి అనురాధ పరిస్థితిని సమీక్షించారు. తొలుత దినేశ్వర్ అనే యువకుడి మృతదేహం లభ్యమైంది. ఆ తర్వాత జరిపిన ముమ్మర గాలింపు చర్యలతో మిగతా వారి మృతదేహాలు కూడా లభ్యమయ్యాయి. మృతుల్లో సికింద్రాబాద్ ముషీరాబాద్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ ధనుష్ (20), ధనుష్ సోదరుడు లోహిత్ (17), కవాడిగూడకు చెందిన చీకట్ల దినేశ్వర్ (17), డిప్లొమా విద్యార్థి సాహిల్ (19), ఖైరతాబాద్ చింతల్ బస్తీకి చెందిన డిప్లొమా విద్యార్థి జతిన్ (17) ఉన్నారు. ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఇద్దరిలో ముషీరాబాద్ రామ్‌నగర్‌కు చెందిన డిప్లొమా విద్యార్థి కొమారి మృగాంక్ (17), ముషీరాబాద్‌కు చెందిన ఎండి. ఇబ్రహీం (20) ఉన్నారు. సమాచారం తెలుసుకున్న మృతుల కుటుంబాలకు చెందిన బంధువులు రోదిస్తూ సంఘటనా చేరుకుని, దిక్కులు పిక్కటిల్లేలా రోదించిన తీరు పలువురిని కలచివేసింది.

**కొండపోచమ్మ ఘటనపై సీఎం విచారం**

సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ ప్రాజెక్టులో యువకులు గల్లంతు అయిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. జిల్లా అధికారులు దగ్గర ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

# 13నుంచి 15 వరకు అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్




హైదరాబాద్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త):
అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ నగరం సిద్ధమవుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 13, 14,15 తేదీల్లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 7వ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించేందుకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా బేగంపేట్ హరిత ప్లాజాలో పర్యాటక, సాంస్కృతిక శాఖ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇం టర్నేషనల్ కైట్, స్వీట్ ఫెస్టివల్ గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. అంతకుముందు స్వీట్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, వివిధ రా ష్ట్రాలకు చెందిన మహిళలు తమ ఇంట్లోనే త యారు చేసిన సంప్రదాయ మిఠాయిలను రుచి చూశారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ మినీ ఇండియా అని,దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో 16 దేశాల నుంచి 47 మంది అంతర్జాతీయ కైట్ ప్లైయర్స్, 14 రాష్ట్రాల నుంచి 60 దేశవాళీ కైట్ క్లబ్ సభ్యులు పాల్గొని పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగుర వేస్తారని వివరించారు. వీటితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను, తెలంగాణ పిండి వంటలను స్టాళ్లలో అందుబాటులో ఉంచుతారని పేర్కొన్నారు. తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, వారసత్వ కట్టడాలు, ప్రాచీన దేవాలయాలను సందర్శించాలని మంత్రి కోరారు. తెలంగాణ టూరిజం శాఖ అందుకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. పర్యాటక ప్రదేశాలను సందర్శించడం వల్ల ఆ ప్రాంత చరిత్ర సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవడంతో పాటు స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. రాబోయే రోజుల్లో కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు.

**కైట్, స్వీట్ ఫెస్టివల్ తెలంగాణ ప్రత్యేకత:స్మితా సబర్వాల్**

పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఇలాంటి ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించరని, అదే తెలంగాణ ప్రత్యేకతని అన్నారు. కైట్ ఫెస్టివల్ లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం కైట్ ఫెస్టివల్‌కు మూడు రోజుల్లో 15 లక్షల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రదర్శన తిలకించటానికి వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్. డి.సోలంకి, క్లిక్ కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి


(మొదటి పేజి తరువాయి)
ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణ పర్యటన ఖరారు

హైదరాబాద్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటించింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో నిర్వహించనున్న 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లేఖ రాశారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పోరాడుతుందని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విస్తృతమైన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు

# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



వరంగల్,జనవరి11,(జర్నలిస్ట్ వార్త):
హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట లో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా మీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



రాయపర్తి/జనవరి 11(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీ హై స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని పాఠశాల పిల్లలచే హరిదాసులు, గంగిరెద్దులు వేషధారణలు,ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ శిబ్ పాల్,,డైరెక్టర్స్ రవీనా రాజ్,వెంకట రెడ్డి, వేముల రమేష్,కే సోమన్న,ఉపాధ్యాయులు రమేష్ ,బాబు తామస్, సుజాత, శైలజ, సరస్వతి, సుమలత, రాణి, పీ ఈ టి శైలజ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -విద్యుత్ శాఖ అధికారి డి ఈ బిక్షపతి



రాయపర్తి/జనవరి 11(జర్నలిస్ట్ వార్త): యాసింగి పంటలలో రైతులకు విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారి వరంగల్ రూరల్ డి ఈ బిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ఉన్న సబ్ స్టేషన్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా సబ్ స్టేషన్ లోని లాగ్ బుక్స్ స్టేషనరీని పరిశీలించారు సబ్ స్టేషన్ పై ఉన్న లోడ్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దీనికి అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది సబ్ స్టేషన్లలో అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సబ్ ఇంజనీర్ ముజాఫర్,ఫోర్ మెన్ బాలయ్య అసిస్టెంట్ లైన్మెన్ లు శ్రీనివాస్, సునీల్, మారం రాజు, నాగరాజు, ఎండి అన్వర్ పాషా, దయాకర్,సురేందర్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా గ్లామర్ స్కూల్ లో ముగ్గుల పోటిలు



కల్లూరు పట్టణం /జనవరి011(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు మండలం లో తెలంగాణా గ్లామర్ స్కూల్ లో శనివారం సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటిల్లో స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు. తొమ్మిదవ తరగతి కీ చెందిన విద్యార్థిని సెకండ్ ప్రైజ్ గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా హాజరైనా కల్లూరు ఇన్స్పెక్టర్ డి హరిత, జిల్లాఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావులు ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు పసుపులేటి జ్యోత్స్న, ఉషాశ్రీ, శ్రీ హర్షిత లకు ప్రధమ, ద్వితీయు,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

### అడవి చీకటి గ్రామాలకు వెలుగును

## అందించిన ఎన్జీవో శ్రీనివాస్



తల్లాడ/జనవరి011(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలంలో ఎస్ న్యూస్ శ్రీనివాస్ గత వారం పది రోజుల నుంచి అనారోగ్యం తో గురై ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొంది కోల్కొని తిరిగి మరల ఇంటికి రావడం జరిగింది. ఏనుకూరు మండలం కొత్త మేడిపల్లి గ్రామంలోనే అడవి జాతి బిడ్డలు వారు అడవిలోని చీకటి ప్రపంచంలో ఉన్నటువంటి తరుణంలో మా రత్తమ్మ సేవా సొసైటీ చైర్మన్ ఎన్జీవో శ్రీనివాస్ అడవి గ్రామాలకి సేవలందించాడు ఆ గ్రామానికి అంగన్వాడి సెంటర్ రేషన్ కార్డ్స్ ఆధార్ కార్డ్స్ సోలార్ బోర్ వెల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే ఒకానొక దపంలో గత 15 సంవత్సరాల క్రితం ఆ గ్రామం అనేది లేదు, ఎన్జీవో శ్రీనివాసరావు కొత్త మేడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని ఆ గ్రామ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అలాంటి సేవ చేయటం వల్లే నాకు దేవుడు రూపంలో ప్రజల రూపంలో నాకు మరో పునర్జన్మ అంటూ ఎన్జీవో శ్రీనివాస్ తెలియపరిచారు.

## యువకుని ప్రాణాలు బలి తీసుకున్న ఆన్ లైన్ బెట్టింగ్

**- 4 లక్షల అప్పుతో మనస్థాపానికి గురైన యువకుడు - ఎవరూ లేని సమయంలో ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

వర్ధన్నపేట/జనవరి 11,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన లైశెట్టి రాజ్ కుమార్ 28 సం: రాలు అనే యువకుడు శనివారం ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. దీంతో మృతుని కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు కన్నీరు మున్నేరుగా విలపించారు. ఇలా ఆన్లైన్ మోసాల కారణంగా అనేకమంది యువకులు బలైపోతూ, తమ కుటుంబాలకు కన్నీరు మిగిల్చి ప్రాణాలు బలి తీసుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందివచ్చిన తనయుడు కళ్ళముందే ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల ఆవేదన వర్ణానితంగా మారింది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజ్ కుమార్ పలుమార్లు ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేసి, విఫలం కావడంతో ఇంటి వద్దనే ఉంటూ పాల వ్యాపారం చేస్తూ సహజీవనం కొనసాగించేవారు. అతను ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడడం ప్రారంభించి, ఆన్ లైన్ మోసానికి ఆ యువకుడు బలయ్యాడని వివరించారు. ఆన్ లైన్ బెట్టింగ్ కారణంగా 4 లక్షల రూపాయలు అప్పుచేసి మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. స్తోమతకు మించిన అప్పు కావడంతో మనస్థాపానికి లోనైన ఆ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని ఆత్మహత్యకు గురైనట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు.



## విశ్వశాంతి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**-ఆటపాటలతో అలరించిన విద్యార్థులు -చిన్నారులను ఆశీరధించిన ఉపాధ్యాయ బృందం**





సత్తుపల్లి పట్టణం /జనవరి011(జర్నలిస్ట్ వార్త)
సత్తుపల్లి పట్టణం లో విశ్వశాంతి విద్యాలయంలో మందస్తు సంక్రాంతి పండగ వేడుకలు శనివారం అంగరంగ వైభావంగా నిర్వహించుకొన్నారు. . అధ్యంతం కన్నుల పండుగా జరిగిన ఈ వేడుకలు సంక్రాంతి సనాతన సంస్కృతిని, సాంప్రదాయాన్ని చాటి చెప్పాయి.సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు రంగవల్లులు, బొమ్మల కొలువు ,భోగి పళ్ళు, తోరణాలు ,బంతిపూలతో, పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. సంక్రాంతి పండుగకు వచ్చే హరిదాసు, జంగం దేవర, సోదిమ్మ, పిట్టలదొర తదితర వేషధారణలో ఆధ్యాంతం ఆకట్టుకున్నారు. నెత్తిపై అక్షయపాత్ర పెట్టుకొని హరిలో రంగ హరి అనే పాటలు పాడుతూ హరిదాసు, సోది చెప్తానమ్మా సోది అంటూ సోదమ్మ, కోతల రాయుడు గా పిట్టలదొర , అయ్యా వారికి దండం పెట్టు, అమ్మ వారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దులు, సన్నాయి మేళంతో గూడు బసవన్నల నృత్యం, జంగం దేవర తదితర వేషధారణలు అధ్యంతం ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులకు భోగి పండ్లు పోసి వారి దోషాలు తొలగిపోవాలని, వారు వృద్ధిలోకి రావాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. చిన్నపిల్లల ఆనందం కొరకు పలు రకాల బొమ్మలతో బొమ్మల కొలువు నిర్వహించారు. పొంగలి తయారుచేసి సూర్య భగవానుడికి కృతజ్ఞత తెలుపుతూ నైవేద్యం సమర్పించారు. భోగి మంటలు చుట్టూ తిరుగుతూ చిన్నారులు కోలాటం నృత్యం చేశారు . గాలిపటాలతో సందడి చేశారు. గంగిరెద్దులను ఆడించిన అనంతరం వాటికి కృతజ్ఞతగా ధాన్యం ఆహారంగా అందించి పూజలు చేశారు. అలంకరణ చేసిన గంగిరెద్దుల విన్యాసాలు





ప్రత్యేక ఆకర్షణ. కోడిపుంజులు, వాటి పౌరుషాన్ని, ప్రాధాన్యతను వివరించారు. ఈ వేడుకలు కళ్లకు కట్టినట్లుగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలించిన స్పెషల్ అధికారి

**- దాదాపుగా పూర్తికావోచ్చిన జాతర ఏర్పాట్లు**
**- ఈసారి భక్తులకు అందుబాటులోకి అదనపు సౌకర్యాలు**
**- ఐనవోలు ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు**



ఐనవోలు/జనవరి 11,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లన్న స్వామి దేవాలయంలో 2025 సంవత్సరం జాతర ఏర్పాట్లు ఎండోమెంట్ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ అధికారి గౌరీ శంకర్ దేవాలయాలను పర్యటించారు. దేవాలయానికి వచ్చే భక్తుల కోసం అనే నిర్వహకులు చేసిన ఏర్పాట్లను పరిశీలిస్తూ ఆలయ ప్రాంగణం అంతా కలియ తిరిగారు.భక్తులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, బాత్ రూం, మరుగుదొడ్ల సౌకర్యాలను గమనించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురవకుండా, జాగ్రత్త చర్యలు పాటించే విధంగా కృషి చేయాలని దేవాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతరాత్ర రాష్ట్రాల నుంచి మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి వచ్చి భక్తులకు దాదాపుగా ఈవో పర్యవేక్షణలో అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. గతంలో కంటే ఈసారి జరగబోయే జాతరకు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. భక్తులలో కొంతమంది వృద్ధాప్యం కలిగిన వారు క్యూ లైన్ లలో ఇబ్బందులు పడకుండా వారికి మలవిసర్జన, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకే క్యూలో అందరూ భక్తులు ప్రయాణించాలంటే ఇబ్బంది పడుతున్నారని గుర్తించి, మరోవైపు విఐపి దర్శనార్థమై క్యూలైన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా అన్ని




సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చి, మల్లన్న స్వామి జాతరను విజయవంతం చేయడానికి సకల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.



జాతరలో భక్తులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారి వెంట దేవాలయ సిబ్బంది అద్దంకి కిరణ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### జాతరకు సర్వం సిద్ధం

మల్లన్న దేవాలయానికి సంబంధించిన స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలకు ససర్వంసిద్ధం చేసినట్లుదేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. జాతరకు సంబంధించిన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. జాతర సమీప ప్రాంతాన్ని అనునిత్యం పరిశీలించే విధంగా 72 సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త చర్యలు పాటించడం జరుగుతుందన్నారు. లక్షలదిగా తరలివచ్చే భక్తులకు అందుబాటులోకి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది



కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ..

- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు
- వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తించేలా చర్యలు
- 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



ఖమ్మం/జనవరి 11,(జర్నలిస్ట్ వార్త):ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల



ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ/జనవరి 11,(జర్నలిస్ట్ వార్త): మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం హనుమకొండ బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక నాయకులి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దర్శనికుడు, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యుడు, దేశం కోసం నిత్యం పరితపించిన దేశభక్తుడు, స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి అంటూ కొనియాడారు. నిజాయితీకి నిలువెత్తు రూపం, నిబద్ధత కలిగిన రాజకీయ నేత లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రధానిగా శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు, ఎంపీ ఆనంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ హనుమకొండ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి, నాయకులు బొంత సారంగం, బిళ్ళ రమణా రెడ్డి, రమేష్, లహరి, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ వృత్తిలో పేద ప్రజలకు సేవలు అందించాలి

- రాయల మౌనికకు శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ప్రజలు



తల్లాడ/జనవరి11,(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం, వెంకటగిరి, బిల్లుపాడు, గ్రామానికి చెందిన రాయల గోవిందరావు కుమార్తె మౌనిక డాక్టర్ భాద్యతలు చేపట్టారు. శనివారం స్థానిక ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పేద కుటుంబంలో జన్మించి, అనేక ఆర్థిక సమస్యలు చవిచూసిన డాక్టర్ మౌనిక పేద ప్రజలకు వైద్య సేవలు అందించి, ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద





భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్ధం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈడుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్ధం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పృష్టంగా అర్ధం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామీజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

**నేడు స్వామి వివేకానంద జయంతి**

# దూసుకపోతున్న గేమ్‌ఛేంజర్

## మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

# బాధలోనూ ఫన్ ఉంటుంది : సమంత



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

# సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

# తెలంగాణ ప్రజలకు దిల్‌రాజ్ క్షమాపణలు



ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. తనకు తెలంగాణ కల్చర్ అంటే ఇష్టమని అందుకు మన దావత్‌ల గురించి చెబుతూ తెల్ల కల్లు, మటన్ అని ప్రస్తావించినట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఒక వీడియో విడుదల చేశాడు. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మూవీ విడుదల సందర్భంగా దిల్ రాజు హోం టౌన్ అయిన నిజామాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో దిల్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్రాలో సినిమాకు ఓ వైబ్ ఇస్తారు. మన దగ్గర (తెలంగాణలో) కల్లు, మటన్ కు వైబ్ ఇస్తాం. చలికాలం చెట్లలోకి పోయి కల్లు తాగుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో పాటు తెలంగాణ ప్రజలంటే తాగుబోతులా అంటూ దిల్ రాజు అనడం కరెక్ట్ కాదని ఈ విషయంలో దిల్ రాజు వెంటనే క్షమాపణలు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.అయితే తాను చేసిన వ్యాఖ్యలపై దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. అందరికీ నమస్కారం మొన్న ఈ మధ్య నిజామాబాదులో మేము సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ చేయడం జరిగింది అది నిజామాబాద్ పట్టణంలో ఫస్ట్ టైం ఇంతకు ముందు ఎప్పుడు మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. ఒకసారి ఫిదా సక్సెస్ మీట్ ఒకటి పెట్టాం మళ్లీ ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం చేశాం. అంటే నిజామాబాద్‌తో నాకున్న అనుబంధం అలాంటిది నిజామాబాద్ జిల్లా వాసిగా అక్కడ ఈ సినిమా ఈవెంట్ చేయాలని చేశాను. అయితే ఆ ఈవెంట్‌లో నేను మన కల్చర్‌లో ఉండే మన దావత్ గురించి మటన్ అలాగే తెల్ల కల్లు గురించి సంబోధించాను. అయితే ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి అని అనుకోలేదు. తెలంగాణ మన కల్చర్ మన దావత్‌ని నేను మిస్ అవుతున్నాను. అందుకే అలా చెప్పాను అని పేర్కొన్నాడు.

# ఆర్.మాధవన్ ప్రధాన పాత్రలో


## 'హిసాబ్ బరాబర్'... ట్రైలర్ విడుదల




ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 నుంచి మరో ఆసక్తికరమైన సినిమా రానుంది. అదే 'హిసాబ్ బరాబర్'. విలక్షణ నటుడు ఆర్.మాధవన్ ఇందులో ప్రధాన పాత్రలో నటించగా నీల్ నితిన్, కీర్తి కుల్హారి ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. జీ5లో జనవరి 24 నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రీమియర్‌కు సిద్ధమైంది చిత్రం. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. ఓ బ్యాంక్ చేసే చిన్న పొరపాటు ఓ వ్యక్తి జీవితాన్ని తలక్రిందులు చేస్తే..అతనెలా స్పందించాడు... న్యాయం కోసం అతను ఎలాంటి పోరాటం చేశాడనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. డ్రామా, కామెడీ, సామాజిక అంశాలతో.. అశ్విన్ ధీర్ దర్శకత్వంలో జియో స్టూడియోస్, ఎస్?పి సినీకార్ప్ ఈ చిత్రాన్ని నిర్మించాయి.రైల్వే డిపార్ట్‌మెంట్‌లో చిరు ఉద్యోగి అయిన రాధే మోహన్ శర్మ పాత్రలో మాధవన్ మనకు ఇందులో కనిపిస్తారు. ఆయన ఓసారి తన బ్యాంక్ ఖాతాలో చిన్న తేడాని గుర్తించి బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తాడు. దాని గురించి ఆరా తీయగా అదొక పెద్ద ఆర్థికమైన మోసమని తెలుస్తుంది. దాని చుట్టు ఉన్న మోసం, అవినీతి వంటి వాటిని సదరు టికెట్ కలెక్టర్ గుర్తిస్తాడు. ఈ క్రమంలో తను ఆ బ్యాంక్ హెడ్ మిక్కీ మెహతా (నీల్ నితిన్) వంటి పెద్ద వ్యక్తితో పోరాటం చేయాల్సి వస్తుంది. ఊహించని మలుపులతో సాగే ఈ కథలో రాధే మోహన్ అనే సామాన్యుడు అవినీతితో వ్యవస్థీకృతమైన సమస్య నుంచి ఎలా ఎదుర్కొంటాడు.. దాన్నుంచి సురక్షితంగా ఎలా బయట పడతాడు? అనే విషయాలను తెరపై చూడాల్సిందే.హీరో ఆర్.మాధవన్ మాట్లాడుతూ "జీ5తో నేను చేసిన తొలి సినిమా ఇది. ఇలాంటి ఓ సినిమాలో భాగం కావటం అనేది యాక్టర్‌గా నాకెంతో సంతోషంగా ఉంది. సామాన్యుడైన రాధే మోహన్ శర్మ పాత్రలో నటించటాన్ని ఎంజాయ్ చేశాను. ఈ పాత్ర నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. మనలో ఉండే కామన్ మ్యాన్ అవినీతికి వ్యతిరేకంగా ఎలా పోరాటం చేశాడనేదే కథ. మూవీ అందరికీ నచ్చుతుంది. ఇలాంటి వాస్తవ కథనాలతో సినిమాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు అశ్విన్ ధీర్ మాట్లాడుతూ "సమాజంలోని అవినీతి, మోసాలను ఓ సామాన్యుడు ఎలా ఎదుర్కొన్నాడనే కథాంశంతో రూపొందిన'హిసాబ్ బరాబర్' అందరినీ ఆలోచింపజేసే చిత్రం. సామాజిక అంశాలతో పాటు ప్రేక్షకులకు కావాల్సిన డ్రామా, కామెడీ, ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. మాధవన్, నీల్ నితిన్, కీర్తి కుల్హారి వంటి వారు తమదైన నటనతో మెప్పిస్తారు. జనవరి 24న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది" అన్నారు.

# ఆ ఊరి అమ్మాయితోనే ప్రభాస్ పెళ్లి?

## ఆసక్తిగా మారిన రాంచరణ్ కామెంట్



టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది మన డార్లింగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే. ఆయన పెళ్లి కోసం ఒక్క తెలుగు రాష్ట్రాలే కాదు.. దేశమంతా ఎదురుచూస్తోంది. ప్రపంచంలోని ఫ్యాన్స్ కూడా ప్రభాస్ పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్‌ను రెబల్ స్టార్ పెళ్లాడుతారని అనేక వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అలాందేమీ జరగలేదు. ఓ రెండేండ్ల క్రితం భీమవరానికి చెందిన రాజుల అమ్మాయిని పెళ్లాడుతారని వార్తలు షికారు చేశాయి. ఈ వార్తలు కూడా గాసిప్‌గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రభాస్ పెళ్లిపై వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభాస్ పెళ్లిపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హింట్ చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' షోలో ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. బాలయ్య.. ప్రభాస్ పెళ్లి గురించి ప్రస్తావన తీసుకురాగా ప్రభాస్ ఫ్యాన్స్‌కు తీపి కబురు అందించారు. అవును.. షోలో ప్రభాస్ ఏ ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోనున్నాడో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అమ్మాయి ఎవరో కాదు.. పదహారు అణాల తెలుగు అమ్మాయి. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంకు చెందిన అమ్మాయిని ప్రభాస్ పెళ్లాడబోతున్నట్లు చరణ్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వార్త నిజం కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. త్వరలోనే ప్రభాస్‌ను పెళ్లిపీటలపై చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.